క్లుప్తంగా

బండి సంజయ్ చిత్రపటానికి క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

కథలాపూర్: మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ చిత్రపటానికి గురువారం క్షీరాభిషేకం చేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకుగాను రూ.కోటి ఉపాధిహామీ పథకం నిధులు మంజూరు చేశారని నాయకులు పేర్కొన్నారు. మండలాధ్యక్షుడు మల్యాల మారుతి, నాయకులు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, కంటి సత్యనారాయణ, వెంకటేశ్వర్‌రావు, కాసోజి ప్రతాప్, కథలాపూర్ మహేశ్, జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.

కథలాపూర్ జెడ్పీ హైస్కూల్‌లో పరీక్ష కేంద్రం

కథలాపూర్: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో కొత్తగా ఎస్సెస్సీ పరీక్ష కేంద్రం కేటాయిస్తూ డీఈవో రాము ఉత్తర్వులు జారీ చేశారని ఎంఈవో శ్రీనివాస్ గురువారం తెలిపారు. గతంలో కథలాపూర్ మోడల్ స్కూల్, గంభీర్‌పూర్, అంబారిపేట గ్రామాల్లోని జెడ్పీ హైస్కూళ్లలో ఎస్సెస్సీ పరీక్ష కేంద్రాలుండేవన్నారు.

కళాశాల విద్యార్థులకు చేయూత

మల్యాల: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనమందించేందుకు దాతలు బియ్యం, వంట సామగ్రి గురువారం అందజేశారు. ప్రిన్సిపాల్ మోతె శివరామకృష్ణ, దాతలు దారం ఆదిరెడ్డి, నులుగొండ సురేశ్, దొంతరవేణి శేఖర్, నేరెల్ల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ పట్టణాధ్యక్షుడిగా లక్ష్మణ్

మెట్‌పల్లి: పట్టణంలోని మాదిగ సంఘ భవనంలో గురువారం ఎమ్మార్పీఎస్ సమావేశం జరిగింది. పట్టణాధ్యక్షుడిగా బర్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా ఎర్రవెల్లి రమేశ్‌ను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు ధూమల గంగారాం, సురుకు శ్రీనివాస్, ఉల్లెందుల గంగాధర్, శశికుమార్ తదితరులున్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

మెట్‌పల్లి: రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన వారికి డిపో మేనేజర్ దేవరాజ్ బహుమతులందించి అభినందించారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు తదితరులున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

మెట్‌పల్లి: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాలకు చెందిన 76 మందికి ఆర్థిక సాయం మంజూరైంది. గురువారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులు అందజేశారు. మున్సిపల్ చైర్మన్ రాణవేని సుజాత, మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, కౌన్సిలర్లున్నారు.

ప్లాస్టిక్ అనర్థాలపై ర్యాలీ


అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

కోరుట్ల: పట్టణంలోని లిటిల్ జీనియస్ స్కూల్ విద్యార్థులు స్టూడెంట్ లెడ్ మూమెంట్ కార్యక్రమంలో భాగంగా గురువారం ప్లాస్టిక్ నిషేధంపై పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కరస్పాండెంట్ బండి మహదేవ్, ప్రిన్సిపాళ్లు రాధాకృష్ణ, వినోద, సంధ్యారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

జగిత్యాల: విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్స్‌లో నేతాజీ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. అధ్యాపక బృందం, భాస్కర్, నర్సయ్య పాల్గొన్నారు.

వృద్ధురాలు అదృశ్యం


రాజమ్మ(ఫైల్)

సారంగాపూర్: మండల కేంద్రానికి చెందిన ఉప్పు రాజమ్మ అనే వృద్ధురాలు డిసెంబర్ 2న లచ్చక్కపేటలో ఉంటున్న తన కుమార్తె రమ ఇంటికి వెళ్లింది. అదేరోజు సాయంత్రం 3 గంటల సమయంలో సారంగాపూర్‌కు బయల్దేరింది. కొద్ది రోజులు బంధువుల ఇళ్లలో గాలించినా ఆచూకీ లభ్యం కాలేదు. రమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై దత్తాత్రి తెలిపారు.

లైబ్రరీ నిర్మాణానికి స్థల పరిశీలన



రాయికల్: బల్దియాలోని మండల పరిషత్ ఆవరణలో రూ.32లక్షల వ్యయంతో నిర్మించనున్న లైబ్రరీకి గురువారం ఈడబ్ల్యూఐడీసీ అధికారి అనిత స్థల పరిశీలన చేశారు. ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఈనెల 26న భూమిపూజ చేయనున్నట్లు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రమాదేవి, నాయకుడు అచ్యుత్ రావు పాల్గొన్నారు.

హిందూ సంస్కృతి, సంప్రదాయాలే ధ్యేయం



రాయికల్: హిందూ సంస్కృతి, సంప్రదాయాలే ధర్మజాగరణ సమితి ధ్యేయమని ధర్మజాగరణ సమితి ప్రముఖ్ సురేందర్ అన్నారు. గురువారం కుమ్మరిపల్లి గ్రామంలో ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో భరత మాతకు పూజలు చేశారు. ఆర్ఎస్ఎస్ సంపర్క్ ప్రముఖ్ లక్ష్మీనర్సయ్య, ధర్మజాగరణ సంయోజక్ శీలం సంతోష్, మాజీ ఎంపీటీసీ ఉడుత రవీందర్, సభ్యులు రవీందర్‌రెడ్డి, పంచతి బాలరాజు, నరేశ్, బాలరాజు పాల్గొన్నారు.

జంతు సంరక్షణ సామాజిక బాధ్యత



మల్లాపూర్: జంతు సంరక్షణ సామాజిక బాధ్యతని కోరుట్ల పశు వైద్య కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్, మెట్‌పల్లి వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బక్కయ్య అన్నారు. గురువారం ముత్యంపేటలో ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో కోరుట్ల పశు వైద్య కళాశాల వైద్య బృందం సందర్శించి పశు వైద్యశిబిరం నిర్వహించారు. 60 గేదెలు, 12 ఆవులకు గర్భకోశ వ్యాధి నివారణకు టీకాలు వేసి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ముత్యంపేట పశు వైద్యాధికారి డాక్టర్ అశోక్, మండల పశు వైద్యాధికారులు గంగప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


జగిత్యాల: దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి


గొల్లపల్లి: శ్రీరాములపల్లిలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు


కోరుట్ల: మాట్లాడుతున్న జువ్వాడి నర్సింగరావు


కథలాపూర్: పెగ్గెర్లలో మాట్లాడుతున్న డీపీవో మదన్‌మోహన్

- మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి

జగిత్యాల: అర్హులందరికీ సంక్షేమ పథకాలు వస్తాయని మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి అన్నారు. గురువారం 36వ వార్డులో ప్రజాపాలన వార్డు సభలో పాల్గొన్నారు. టీపీఎస్ ప్రవీణ్, అపర్ణ పాల్గొన్నారు.

గొల్లపల్లి: శ్రీరాములపల్లి గ్రామంలో గ్రామసభలో అధికారులను గ్రామస్తులు నిలదీశారు. అర్హులమైనా ఎందుకు జాబితాలో రాలేదని ప్రశ్నించారు. దీంతో తహసీల్దార్ గ్రామసభ మధ్యలోనే వెళ్లిపోయారు.

కోరుట్ల: పట్టణంలోని పలు వార్డుల్లో గ్రామసభలు నిర్వహించారు. 23వ వార్డులో కాంగ్రెస్ కోరుట్ల సెగ్మెంట్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు మాట్లాడారు. కమిషనర్ బట్టు తిరుపతి, గడ్డమీది పవన్, కౌన్సిలర్లు, పుప్పాల ఉమాదేవి-ప్రభాకర్, తిరుమల గంగాధర్, నాగభూషణం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జువ్వాడి నర్సింగరావు అన్నారు. అయిలాపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడారు. మండల అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ అధ్యక్షుడు పెరుమండ్ల సత్యనారాయణగౌడ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేశ్‌గౌడ్, కేడీసీసీ మాజీ డైరెక్టర్ నాగునూరి గంగాధర్‌గౌడ్, నాయకులు ముక్కెర లింబాద్రి, చింతకుంట సంజీవరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కల్లూర్, సర్పరాజ్‌పూర్, మోహన్‌రావుపేట, సంగెం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. అయిలాపూర్, సంగెంలో అధికారులను నిలదీశారు. తహసీల్దార్ కిషన్, ఎంపీడీవో రామకృష్ణ, ఏవో నాగమణి, ఎంపీవో కృపాకర్, ఆర్ఐ రాజేందర్‌రావు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులైన నిరుపేదలంతా దరఖాస్తు చేసుకోవాలని జువ్వాడి నర్సింగరావు సూచించారు. పట్టణంలోని పలు వార్డు సభలకు హాజరయ్యారు. కమిషనర్ మోహన్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

జగిత్యాలరూరల్: తిమ్మాపూర్ గ్రామంలో అనర్హుల పేర్లు వచ్చాయని ఆందోళన చేపట్టారు.

కథలాపూర్: అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రజాపాలన లక్ష్యమని జిల్లా పంచాయతీ అధికారి మదన్‌మోహన్ అన్నారు. పెగ్గెర్ల, చింతకుంట, బొమ్మెన, ఇప్పపెల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. తహసీల్దార్ వినోద్, ఎంపీడీవో శంకర్, మార్కెట్ డైరెక్టర్లు వంగ మహేశ్, కారపు గంగాధర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మల్యాల: మానాల, మ్యాడంపల్లి, తక్కళ్లపల్లి, లంబాడిపల్లి, రాంపూర్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీవో స్వాతి, ఏవో చంద్రదీపక్, డిప్యూటీ తహసీల్దార్ నీతా, ఏఈ ఇబ్రహీం, మునీవర్, ఎంపీవో ప్రవీణ్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి: బతికపల్లి గ్రామంలో తమ పేర్లు ఎందుకు రాలేదని అధికారులను ప్రశ్నించారు. ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎంపిక చేసిన వాటిలో అభ్యంతరాలుంటే లిఖితపూర్వకంగా రాసిస్తే విచారణ చేసి తొలగిస్తామన్నారు. ల్యాగలమర్రి, సుద్దపల్లి, దోమలకుంట, రాములపల్లి, రామబద్రునిపల్లి గ్రామాల్లో గ్రామసభలు జరిగాయి. తహసీల్దార్ రవీందర్, ఏవో శ్రీకాంత్, డిప్యూటీ తహసీల్దార్ లాస్యశ్రీ, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మల్లాపూర్: సంక్షేమ పథకాలను అర్హులైనవారందరికీ అందజేస్తామని తహసీల్దార్ వీర్‌సింగ్, ఎంపీడీవో శశికుమార్‌రెడ్డి, ఎంపీవో జగదీశ్ అన్నారు. ఒబులాపూర్, సంగెం-శ్రీరాంపూర్, గొర్రెపల్లి, గుండంపల్లి, కుస్తాపూర్, సాతారం గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలకు హాజరయ్యారు. ఏఈవోలు, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: జాబితాలో పేర్లు లేవని అధైర్యపడొద్దని ఎంపీడీవో, గ్రామ ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ అన్నారు. కొమటికొండాపూర్, అమ్మక్కపేట, తిమ్మాపూర్, తిమ్మాపూర్‌తండా, ఎర్దండి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు, ప్రత్యేక అధికారులు, తహసీల్దార్ ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అఖిల్, ఏవో రాజ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

అర్హులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి

- అడిషనల్ కలెక్టర్ గౌతమ్‌రెడ్డి


అయోధ్యలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ గౌతమ్‌రెడ్డి

రాయికల్: అర్హులందరికీ పథకాలు అందిస్తామని అడిషనల్ కలెక్టర్ గౌతమ్‌రెడ్డి అన్నారు. గురువారం రాయికల్ మండలం అయోధ్య గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అర్హులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండలంలోని చింతలూరు, రామాజీపేట, కుమ్మరిపల్లి, మైతాపూర్, కొత్తపేట, మూటపల్లి, కిష్టంపేట, రాయికల్ పట్టణంలో 7,8,9 వార్డుల్లో గ్రామసభలు నిర్వహించారు. రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, స్పెషల్ ఆఫీసర్ రాము, కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఎంపీవో సుష్మ, తహసీల్దార్ ఖయ్యూం, ప్రత్యేకాధికారులు పద్మయ్య, దేవదాసు, రాజలింగం, సంధ్య, నరేందర్ పాల్గొన్నారు. అనంతరం గౌతమ్‌రెడ్డి అల్లీపూర్‌లోని మహాత్మజ్యోతిరావుపూలే గురుకులాన్ని తనిఖీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ ఖయ్యూం, ఎంపీవో సుష్మ ఉన్నారు.

క్యారమ్స్ పోటీలు ప్రారంభం


క్యారమ్ ఆడుతున్న మొదటి అదనపు జిల్లా జడ్జి నారాయణ

జగిత్యాలజోన్: జిల్లా కోర్టులో న్యాయవాదుల క్యారమ్స్ పోటీలను గురువారం మొదటి అదనపు జిల్లా జడ్జి సుగళి నారాయణ ప్రారంభించారు. కొద్దిసేపు న్యాయవాదులతో క్యారమ్ ఆడి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డబ్బు లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి భూమి రమణకుమార్ పాల్గొన్నారు.

మహాసభ విజయవంతం చేయాలి


పెగడపల్లిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

జగిత్యాల/జగిత్యాలటౌన్: బీడీ కార్మికుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా ఈనెల 30న కోరుట్లలో నిర్వహించే బీడీ కార్మిక రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్రం పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభ పోస్టర్‌ను గురువారం పట్టణంలో ఆవిష్కరించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేశ్, ఏఐటీయూసీ బీడీ కార్మిక సంఘం కమిటీ జిల్లా నాయకుడు వెన్న మహేశ్, కార్మిక సంఘం నాయకులు డీవీ రాజు, ఎండీ అతిక్, ఎండీ సాజిద్, ధర్మరాజ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి: ఈనెల 30, 31ల్లో కోరుట్లలో జరిగే తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ 2వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం మహాసభలకు సంబంధించి గోడ ప్రతిని ఆవిష్కరించారు. నాయకులు ప్రవీణ్, సురేశ్, బుచ్చయ్య, మానిక్యం, రాజయ్య, రవి, రాజు, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

సభ జయప్రదం చేయాలి


మైతాపూర్‌లో నినాదాలు చేస్తున్న నాయకులు

రాయికల్: ఎస్సీ వర్గీకరణ అమలుకు హైదరాబాద్‌లో మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే లక్ష డప్పులు.. వేల గొంతులు కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు తలారి రాజేశ్ కోరారు. గురువారం మైతాపూర్ గ్రామంలో ఎస్సీలతో సమావేశమయ్యారు. నాయకులు బొమ్మెన బాబు, సూరజ్, లక్ష్మణ్, అజయ్, బాలయ్య, సురేశ్, తిరుపతి పాల్గొన్నారు.

సారంగాపూర్: లక్ష డప్పులు.. వేల గొంతులతో ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ తరలుదామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీశ్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం బట్లపల్లి గ్రామంలో సమావేశమయ్యారు. నాయకులు పూదూరి శోభన్, తిరుపెల్లి మధుకర్, అజయ్, రాకేశ్, రఘు, ముత్తయ్య, లచ్చయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షుడిగా కొమిరెడ్డి వారసులనే నియమించాలి

మల్లాపూర్: జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ) అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యేలు కొమిరెడ్డి రామ్‌లు, జ్యోతక్క వారసులైన కరంచంద్, విజయ్‌ఆజాద్‌లలో ఒకరిని నియమించాలని బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని హన్మాండ్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. యూత్ మండల మాజీ అధ్యక్షుడు జవిడి రాజరెడ్డి, ఉపాధ్యక్షుడు కొత్తూరి మారుతి, నాయకులు ఆకుతోట లోకేశ్, ఎర్ర సాయికుమార్, గంగుల శ్రీనివాస్, పుప్పాల వినోద్, కుక్కదువ్వ సాయి, నూతిపెల్లి ధర్మరాజ్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి 161 రోజుల జైలు


తహసీల్దార్ ఎదుట నిందితుడిని బైండోవర్ చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

రాయికల్: బైండోవర్ ఉల్లంఘించినందుకు రాయికల్ మండలం ఉప్పుమడుగు గ్రామానికి చెందిన అల్లెపు వెంకటనర్సయ్యకు 161 రోజుల జైలుశిక్ష విధించినట్లు తహసీల్దార్ ఖయ్యూం తెలిపారు. గ్రామానికి చెందిన వెంకటనర్సయ్య ఎక్సైజ్ నేరంలో పట్టుబడ్డాడు. అతడిని బైండోవర్ చేయగా ఉల్లంఘించి మళ్లీ నాటుసారా విక్రయిస్తూ మరోసారి పట్టుబడ్డాడు. దీంతో అతడికి రూ.లక్ష జరిమానా విధించారు. జరిమానా సకాలంలో చెల్లించకపోవడంతో గురువారం ఎక్సైజ్ సీఐ సర్వేశ్వర్‌రావు తహసీల్దార్ ఎదుట మరోసారి బైండోవర్ చేశారు. దీంతో ఆయన 161 రోజుల జైలుశిక్ష విధించినట్లు తెలిపారు. ఎక్సైజ్ డీటీఎఫ్ సీఐ రాజమౌళి, ఎస్సైలు స్వప్న, రాజేందర్, ఎస్సై సుధీర్‌రావు పాల్గొన్నారు.


కోరుట్లలో నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు


ధర్మపురిలో..


కుమ్మరిపల్లిలో..

సుభాష్ చంద్రబోస్‌కు నివాళి

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. డిస్ట్రిక్ట్ చైల్డ్ మ్యారేజ్ కోఆర్డినేటర్ భూమేశ్, షీటీం కానిస్టేబుల్ సౌజన్య, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రమోద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సంగీతరాణి పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో మరింత రాణించాలని ఎస్ఎస్వీ డిగ్రీ కళాశాల చైర్మన్ రామకృష్ణ అన్నారు. సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలో ఖేల్ ఉత్సవ్ 2025 పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవగా.. వారిని అభినందించారు. డైరెక్టర్ నరేశ్, ప్రిన్సిపాల్ మునీందర్ పాల్గొన్నారు.

కోరుట్ల: కోరుట్లలో బీజేపీ నాయకులు నివాళి అర్పించారు. నందిచౌరస్తా వద్ద సుభాష్ విగ్రహానికి పూలమాలలు వేశారు. పట్టణ అధ్యక్షుడు బింగి వెంకటేశ్, బీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, నాయకులు తిరుమల వాసు, సుదవేణి మహేశ్, కౌన్సిలర్ మాడవేణి నరేశ్, పోతుగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ధర్మపురి: పట్టణంలోని నందీకూడలి వద్ద నివాళి అర్పించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్, లవన్‌కుమార్, వైకుంఠం, దివిటి శ్రీధర్ తదితరులున్నారు.

రాయికల్: కుమ్మరిపల్లి, అల్లీపూర్, రాయికల్, రామాజీపేట గ్రామాల్లో నివాళి అర్పించారు. నాయకులు పాల్గొన్నారు.

పెగడపల్లి: బీజేపీ మండల నాయకులు అంబేద్కర్ చౌరస్తా వద్ద నివాళి అర్పించారు. జిల్లా అధికార ప్రతినిధి సత్యం, మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు కొమురెల్లి, నాయకులు రవీందర్‌రెడ్డి, అంజన్న, బాబు, మల్లేశ్, గట్టయ్య, శ్రీనివాస్, జనార్దన్, పరశురాం, అజయ్, లక్ష్మీనారాయణ, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్: రేగుంట గ్రామంలో సుభాష్ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచి పెట్టారు. వినీత, గడ్డం అశోక్‌రెడ్డి, నిమ్మల రాజు, గనవేణి మల్లేశ్, నిమ్మల భూమరెడ్డి, ఏనుగు రాజు, శిశుపాల్‌రెడ్డి, రాజేశ్, తిరుపతిరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, సుధాకర్ తదితరులున్నారు.

కోరుట్ల రూరల్: యూసుఫ్‌నగర్ గ్రామంలోని ఈగల్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాజ్‌కుమార్, కిషోర్, రఘు, వేణు, ప్రేమ్, మహేశ్, పవన్, విఘ్నేశ్, ధనుశ్, శివ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలో యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. మెట్‌పల్లి డివిజన్ యువజన సంఘాల సమితి అధ్యక్షుడు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొడిమ్యాల దీపక్‌రాజ్, టీజేఎస్ మండలాధ్యక్షుడు కంతి రమేశ్, నాంపల్లి రమేశ్, అబ్బడి రాజారెడ్డి, శ్రీనివాస్, అనిల్, బోస్, గణేశ్, పాపన్న తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యమందించాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రమోద్‌కుమార్

జగిత్యాల: గర్భిణిగా ఉన్నప్పుడు మెరుగైన వైద్యమందిస్తే ఆరోగ్యవంతమైన శిశువు జన్మించడానికి తోడ్పడుతుందని డీఎంహెచ్‌వో ప్రమోద్‌కుమార్ అన్నారు. హైరిస్క్ ప్రెగ్నెన్సీ నిర్వహణపై ఐఎంఏ హాల్‌లో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మహిళలకు మెళకువలు నేర్పుతూ ఆరోగ్యంగా ఎలా ఉండాలో సూచించాలన్నారు. పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జైపాల్‌రెడ్డి, రాష్ట్ర టీవోటీ డాక్టర్ చరణ్, ప్రోగ్రాం ఆఫీసర్ సమియోద్దీన్, శ్రీనివాస్, రవీందర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

జగిత్యాల: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ ఉద్యోగులు శాఖ రాష్ట్ర డైరెక్టర్ గోపిని గురువారం హైదరాబాద్‌లో కలుసుకున్నారు. వివిధ సమస్యలపై వినతిపత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన ఆయన పరిష్కారానికి హామీ ఇచ్చారు. అనంతరం ఉద్యోగులు ధర్మపురి లక్ష్మీనృసింహస్వామి మెమోంటో, లడ్డూప్రసాదం అందించారు. కార్యక్రమంలో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి, వెటర్నరీ అసిస్టెంట్లు గరిగంటి రవి, ఆకుల నాగరాజు, కొండాల్, శంకర్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.

రైతులు సంఘటితం కావాలి


కోస్నూర్‌పల్లెలో ఎండ్ల బండిపై వెళ్తున్న కార్యవర్గ సభ్యులు

ధర్మపురి: రైతుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం సంఘటితం కావాలని రాష్ట్ర రైతు నాయకుడు విక్రమ్‌రెడ్డి అన్నారు. వ్యవసాయదారులకు మారుపేరుగా నిలుస్తున్న మారుమూల గ్రామమైన కోస్నూర్‌పల్లె గ్రామంలో గురువారం శ్రీవినాయక రైతు మిత్ర సంఘానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్నం నర్సింహరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ముడిమడుగు శంకర్, ఉపాధ్యక్షుడిగా ఏదుల భీమయ్య, కార్యదర్శిగా బుక మల్లేశ్, కోశాధికారిగా ముడిమగుడు చంద్రయ్య, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. సభ్యులను సన్మానించి ఎండ్ల బండ్లలో ఊరేగించారు.

కుక్కల దాడిలో యువకుడికి గాయాలు

రాయికల్: దావన్‌పల్లి గ్రామంలో గురువారం కుక్కలు దాడి చేయడంతో భూక్య తిరుపతికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు ఆస్పత్రిలో చేర్చారు.